నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | ఏప్రిల్ 20, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లోకి సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు చేరిక



నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో సింగిల్ విండో డైరెక్టర్ నే త్రికపుల శ్రీనివాసులు గత మూడు రోజుల క్రితం ఎమ్మెల్యే ఏ న్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేకపోవడంతో సొంత పార్టీ అయినా బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. శుక్రవారం పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జంబులయ్య, నాగన్న, కొండ లక్ష్మయ్య,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏడు నామినేషన్లు

- నాగర్ కర్నూల్‌లో ఒకటి , మహబూబ్‌నగర్‌లో ఆరు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ మొదటి రోజు కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు రవి, బీజేపీ అభ్యర్థిగా భరత్ ప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు. రెండో రోజు బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ వేశారు. అదేవిధంగా మహ బూబ్‌నగర్‌లో మొదటి రోజు బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణ నామినేషన్ వేయగా రెండోరోజు స్వతంత్ర అభ్యర్థిగా హరేందర్‌రెడ్డి ,బీఆర్ఎస్ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డి ,స్వతంత్ర అభ్యర్థిగా శ్రీధర్ రెడ్డి ,సరోజమ్మ ,నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ నుండి వంశీ చంద్ రెడ్డి, మరో స్వతంత్ర అభ్యర్థి ఉమాశంకర్లు నామినేషన్లు వేశారని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ కలెక్టర్లు రవినాయక్, ఉదయ్‌కుమార్ అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సేవాదళ్ లో పలువురికి నియామకం చేపట్టారు. జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా లోక్ నాథ్, జిల్లా కార్యదర్శిగా సంజీవ్ కుమార్, పట్టణ సేవాదళ్ అధ్యక్షుడిగా ఎండి. అలీ అమీరుద్దీన్ లను నియామకం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జితేందర్, జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డికి ఉత్తర్వులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి సుదీర్ఘమైన చరిత్ర ఉందన్నారు. సేవాదళ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు ఎంతో కీలకమైనవని, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. సేవాదళ్ విభాగాన్ని జిల్లా, పట్టణంలో మరింతగా పటిష్టం చేయాలని వారు సూచించారు. పదవులు పొందిన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర నాయకులతోపాటు సీనియర్ సేవాదళ్ నాయకులు అన్వర్ పాషా, సుబాష్ ఖత్రి,సంజీవ్ రెడ్డి వాజిద్‌పాషా,లక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

అంబలి కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యశాల యజమాన్యం వేసవిలో ప్రజల దహర్తిని తీర్చేందుకు అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు.శుక్రవారం ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ బాటసారులకు అంబలి పోశారు. అనంతరం సుశ్రుత ప్రజా వైద్యశాల డాక్టర్స్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ ప్రతిభతో కలిసి ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి వేసవికాలంలో బాటసారులకు వేసవిలో ఎంతో రక్షణగా ఉపయోగపడే అంబలి కేంద్రాన్ని నడిపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.బాటసారి లందరూ ప్రతిరోజు ఉదయం 10 గంటలకు ఇక్కడ అంబలి అందుబాటులో ఉంటుందన్నారు. అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ ఎక్కువ మంచినీరు తీసుకొని ద్రవపదార్థాలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాన్సలెన్స్ డాక్టర్ లతా ప్రియాంక, డాక్టర్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ ఆత్మహత్య



మహబూబ్ నగర్ : పాలమూర ఎవెలుగు,గుర్తుతెలియని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసు కున్నది. శుక్రవారం ప్రభుత్వాసుపత్రి వెనకాల గల పాత ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాల యంలో మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే స్పందించి టూ టౌన్ ఎస్ఐ ఓబుల్ రెడ్డి ఘటనా స్థలానికి చేరారు. మృతి చెందిన మహిళ చీరతో గొంతుకు ఉరేసుకుని చనిపోయినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

'కాంగ్రెస్‌తోనే ప్రజలకు పూర్తి న్యాయం'



నవతెలంగాణ-మహమ్మదాబాద్

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు పూర్తి న్యాయం జరుగుతుందని, అందుకు చేవెళ్ల ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో మండల బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్యకర్తలు మరో యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పై ఉన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని మాజీ ఎంపీ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు నన్ను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తూ గతంలో ఎంపీగా ఉండి ఏమీ అభివృద్ధి చేశావని ప్రశ్నించారు.అనంతరం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మండలంలోని ప్రతి గ్రామంలో వందలాది ఇండ్లను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.పది సంవత్సరాలు బీఆర్ఎస్ అధికారంలో ఉండి మండలంలో ఒక్క గ్రామంలోనైనా ఒక ఇల్లు కట్టించారా ప్రశ్నించారు.అందుకోసమే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించారని గుర్తు చేశారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి మన ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించి చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమతం శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు,మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గిర్ధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ,మాజీ ఎంపీపీ శాంతి రంగ్య మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పవన్ కుమార్, ఎంపీటీసీలు చెన్నయ్య, వెంకట్ రాములు,లక్ష్మీ మోహన్,నాయకులు మాజీ ఉపసర్పంచ్ అశోక్ కుమార్ ,విష్ణువర్ధన్ రెడ్డి,ఈసా,లక్ష్మీకాంత్ రెడ్డి,ముకుందం,సి కేశవులు,కొత్త నారాయణ,శ్రీకాంత్ రెడ్డి, కొత్త నరసింహులు పాల్గొన్నారు.

జనసంద్రమైన పాలమూరు గడ్డ

- మెట్టుగడ్డ నుండి గడియారం వరకు ర్యాలీలో సీఎం
- పార్టీ శ్రేణుల్లో జోసెఫ్ పెంచిన రేవంత్ ప్రసంగం
- వంశీ నామినేషన్ కి హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం వర్గానికి చల్లా వంశీచందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి రాకతో పాలమూరు జిల్లా కేంద్రం జలసంద్రంగా మారింది. శుక్రవారం చల్లా వంశీ చందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఉదయం 10 గంటలకి జిల్లా కేంద్రానికి వస్తారని పార్టీ ప్రకటించడంతో పార్టీ కార్యకర్తలు శ్రేణులు సమయానికి మెట్టుగడ్డ ప్రాంతానికి చేరుకున్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జడ్చర్ల వరకు హెలికాప్టర్ ద్వారా రావలసిన ముఖ్యమంత్రి అనువార కారణాలతో రద్దు అవ్వడం వలన హైదరాబాదు నుండి రోడ్డు మార్గంలో వచ్చారు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ముఖ్యమంత్రి వచ్చేవరకు మండుటెండలో పార్టీ కార్యకర్తలు నాయకులు వేచి ఉన్నారు. అక్కడినుండి గడియారం చౌరస్తా వరకు ఓపెన్ టాప్ జీపుపై ర్యాలీ సాగింది. సొంత గడ్డకు ముఖ్యమంత్రి రావడంతో పార్టీ కార్యకర్తలు శ్రేణులు ఆయన ప్రసంగం వినేందుకు ఎంతో హుషారుగా ఉత్తేజంగా కనిపించారు. గడియారం చౌరస్తా దగ్గర జరిగిన కార్నర్ మీటింగులు పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే పార్టీ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ప్రసంగిస్తూ బిజెపి తరపున పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ నాది ఒకే ప్రాంతమని గద్వాల నడిగడ్డ వారి వారి కుటుంబం చేసిన అరాచకాలను తన ప్రసంగం ద్వారా పార్టీ శ్రేణులకు వినిపించారు.ఎంతో మంచి వ్యక్తి అయినా చల్లా



వంశీ చంద్రారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతిష్ట మరింత పెరుగుతుందని పార్లమెంటులో ఈ ప్రాంతానికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు నేను ఎంతో కృషి చేస్తానని వెల్లడించారు.అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 70 సంవత్సరాల తర్వాత ఈ ప్రాంతం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహించే అవకాశం వచ్చిందని పాలమూరు అంటే లేబర్ జిల్లా కాదు రాష్ట్రాన్ని పాలించే సత్తా ఉందని నిరూపించారని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులలో ఈ ప్రాంతంలోని అనేక పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు 1000 కోట్ల అభివృద్ధి నిధులను ఇప్పటికే విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. పాలమూరు బిడ్డ తెలంగాణ నే కాకుండా పక్క రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికి ఆహ్వానిస్తున్నారంటే ఈ ప్రాంత బిడ్డగా మనందరి గౌరవాన్ని మరింత పెంచే విధంగా ఉందని ఉత్తేజ పురాతకంగా ప్రసంగించారు ఈ ప్రాంతం ఎంపీగా పనిచేసే రాష్ట్రానికి తెచ్చిన అని చెప్పుకునే కే చంద్రశేఖర రావు గత పది సంవత్సరాల పాలనలో పాలమూరు యూనివర్సిటీకి నిధులు కేటాయించాలి అని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా తీసుకురా వడానికి కృషి చేయలేదని బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ కూడా ఈ ప్రయత్నం చేయలేదని విమర్శలు గుప్పించారు. గడీల దొరసానమ్మ అంటూ ప్రసంగించడంతో కార్యకర్తలు చప్పట్లతో మారుమోగింది. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలు గెలిపించాలని అత్యధికంగా ఉన్న ముదిరాజుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.మదిరాజులకు పంద్రాగస్టులోపు మంత్రి పదవి విస్తానని బీసీ డీ నుండి ఏకు మార్చేందుకు సుప్రీంకోర్టు వరకు పోరాడే శక్తి నాకు ఉందని పక్కగా సాధిస్తారని. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఎస్సీ వర్గీకరణను తప్పక సాధిస్తానని ఆయన హామీ ఇచ్చారు. లక్ష మెజారిటీతో చల్లా వంశీ చంద్రారెడ్డిని గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలిపించారు.ఈ నామినేషన్ కార్నర్ మీటింగ్ కు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మహబూబ్నగర్ ఎమ్మెల్యే యానం శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి నారాయణపేట ఎమ్మెల్యే పర్నిక రెడ్డి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబైదుల్లా కొత్వాల్ స్థానిక నాయకులు ఎంపీ వెంకటేష్ సురేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



సాహసోపేత యాత్ర సలేశ్వరం


- తెలంగాణ అమరనాథ్‌గా పేరు ప్రఖ్యాతులు
- నల్లమలలో అరుదైన జలపాతాలు, పర్యాటక దృష్యాలు
- సలేశ్వర్యంలో చెంచులే పూజారులు
- ఈనెల 22 నుండి జాతర ఉత్సవాలు మొదలు
- తరలి రానున్న నాలుగు రాష్ట్రాల నుంచి పర్యాటకులు



తెలంగాణ అమరనాథ్‌గా పేరుగాంచిన సలేశ్వర్వం జాతర ఈనెల 22 నుంచి ప్రారంబం కానున్నది. ఈ తరుణంలో ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. నల్లమల జలపాతాలు, ఎతైన కొండలు, అరుదైన వనమూలికలు, వణ్య ప్రాణులు ఉండే దట్టమైన అటవీ ప్రాంతంలో సలేశ్వరం జలపాతం ఉంది. కొండల మధ్య నుంచి జాలువారుతున్న జలదృష్యలు చూపరులను కట్టి పడేస్తాయి. అక్కడ పొద్దస్తమానం రాత్రిలాగానే ఉంటుంది. మధ్యహ్నం 12 గంటల సమయంలో మాత్రమే ఒక 30 నిమిషాలు సూర్యుడు కనిపించి పగలు లాగా ఉంటుంది. మిగితా సమయం మొత్తం చెట్లు కొండల మధ్య చిమ్మ చీకటిలాగానే ఉంటుంది. ఈ దృష్యాలను చూడటానికి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట, తమిళనాడు తెలంగాణ ముఖ్య నగరాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు మూడు రోజుల పాటు వచ్చి జలపాతాలను చూసి తనవి తీర ఆనందిస్తారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దట్టమైన అటవీ ప్రాంతం నుంచి చిన్న బాట గుండా అడవి చెట్ల మధ్య గుట్టల గుండా సుమారు ఐదు కిలోమీటర్ల కాలినడక పోవాల్సి ఉంటుంది. పకృతి రమణీయత పక్షుల కిలకిలలు, వన్య మృగాల గాండ్రింపులు, ముఖ్యంగా అటవీ ప్రాంతంలో పండ్లు, పూలు, తథితర వాటిని ఆస్వాదిస్తూ... ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఉగాది తర్వాత వచ్చే తొలి పౌర్ణమి నాడు ఈ సలేశ్వరం జాతర ఉంటుంది. కొండలు లోయలు ఎక్కి దిగుతూ.. యువత కేరింతల నడుమ జరిగే ప్రయాణం మనలను అలసట రానివ్వదు. ఇరుకైన బాటలో నడవాల్సి ఉంది. పట్టు తప్పిదే వందల పీట్ల లోతుల పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదముంది. హైదరాబాద్ శ్రీశైలం రహదారి నుంచి పరహాబాద్ మీదగా రాంపూర్, చెంచుపెంట వరకు కిక్కిరిసన జనంతో అడవి జనారణ్యంగా మారుతోంది. సలేశ్వరం చేరుకోవడానికి మరో దారి లింగాల మండలం అప్పాపూర్ మీదగా గిరిజన గుండాల మీదగా కూడా వెల్లవచ్చు. ఎక్కడి నుండి అయినా కాలినడక తప్పదు. అత్యంత ప్రమాధకరమైన మార్గం బెత్తెడు మార్గం గుండా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని





ప్రయాణించే ఈ యాత్ర అనేక మందికి సంతృప్తిని ఇస్తుంది. పెద్దలు మాత్రమే ప్రయాణం చేస్తారు తప్ప పిల్లలు వృద్దులు, వికలాంగులు ఇక్కడికి రావడం కష్టం. ఇంకా ఇలాంటి ప్రదేశాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దితే ఈ ప్రాంతం ఆర్థికంగా వృద్ధి చెందడమేగాక ప్రభుత్వానికి సైతం ఆదాయం వస్తోంది. సలేశ్వరంతో పాటు మరో అరుదైన ప్రదేశం లొద్దిమల్లయ్య. ఈ ప్రయాణం సైతం సాహసోపేతం అయినదే. ముఖ్యంగా అడివిలోనే ప్రయాణం చేసి జలపాతం చూడవచ్చు. ఇక మల్లెల తీర్థం, ఉమామహేశ్వరంతో పాటు మల్లమ్మ కన్నీరు వంటి అనేక ప్రదేశాలున్నాయి. వీటిని పర్యాటక కేంద్రాలుగా గుర్తించి యాత్రికులకు సౌకర్యాలు కల్పిస్తే.. ఇంకా అభివృద్ధి జరుగుతుందని పర్యాటకులు అభిప్రాయం వ్యక్త చేస్తున్నారు.

ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు జాతర

ఈనెల 22 నుండి మూడు రోజుల పాటు సలేశ్వరం జాతర ఉంటుందని నాగర్‌కర్నూల్ కలెక్టర్ చెబుతున్నారు. నల్లమల అభయారణ్యంలో వెలిసిన ఈ సలేశ్వరం జాతరను ఏడాది పొడువునా.. నిర్వహించాలని యాత్రికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇక్కడి చెంచులు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. ఏడాది మొత్తం యాత్రికులు వస్తే...మా జీవణ వైవిద్యం దెబ్బతింటుందని వారు మూడు రోజులకు మించి నిర్వహించరాదని చెబుతున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకొని యాత్రికులు నిబంధనల మేరకు నడుచుకోవాలని సూచిస్తున్నారు.

నేలకొరిగిన వరి పంట

- 10 ఎకరాల్లో పంట నష్టం
- గురువారం రాత్రి కురిసిన వర్షానికి బీభత్సవం
- చేతికొచ్చిన పంట నేలపాలు



నవ తెలంగాణ- మరికల్

గురువారం రాత్రి కురిసిన వర్షానికి బీభత్సమైన గాలి వీయడంతో మరికల్ మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు పూసలపాడు గ్రామమం లో పలు రైతులకు సంబంధించిన చేతికొచ్చిన వరి పంటలు దెబ్బతిన్నాయి.గత రాత్రి కురిసిన ఆకాల వర్షానికి వరి పంట పూర్తిగా నేలకొరిగాయి.మండల పరిధిలోని పూసలపాడు గ్రామానికి చెందిన రైతు కమ్మరి రవికి సంబంధించిన రెండు ఎకరాల వరి పొలం పూర్తిగా నేలకొరిగి పనికి రాకుండా పోయింది. అరుగాలం కష్టించి పండించిన వరి పంట చేతికొచ్చి కూత కోసే సమయంలో ఇలా నేలకొరిగి నష్టాన్ని చేకూర్చడంపై రైతు రవి కన్నీరు మున్నీరయ్యారు. ఉన్నట్టుండి వాతావరణం లో మార్పు జరిగి ఒక్కసారి గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది.దీంతో చేతికొచ్చిన పంట ఒక్కసారిగా నేలపాలు అయ్యింది.మండల పరిధిలో ఓ రైతు ఆరు ఎకరాలలో వేసుకున్న పొప్పిడి తోట వడగండ్ల వానకు పూర్తిగా దెబ్బతింది. దీంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.దీంతో ఇంత కాలం కష్టపడ్డ కష్టంతా ఒక్క వానతో కాయలు అన్ని నేలపాలయ్యాయి. మండలంలోని వరి పంటల పరిస్థితి కూడ అదే విధంగా ఉంది. రైతులందరు అప్పులు చేసి వరి పంటలు వేసి ఇంతకాలం కాపాడుకుంటు వచ్చారు.అనుకోకుండా కురిసిన వడగండ్ల వానకు వడ్లు అన్ని రాలిపోయి వరి పంట అంతా నేలకొరిగింది.చేసిన కష్టం వృధా అయి చేతికొచ్చిన పంట నేలపాలుకావడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.తమ బాధ ఎవరితో చెప్పుకోవాలో చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తగిన పంట నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.



నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- హాజరవుతున్న మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి,
- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- బాలానగర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని శనివారం జడ్చర్ల నియోజకవర్గం లని బాలానగర్. రాజాపూర్ మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం రాజాపూర్ మండల కేంద్రంలో జెకె పంక్షన్ హాల్లో నిర్వహించ నున్నట్టు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరవుతున్నారని మండల జెడ్పీటీసీలు, ఎంపీపీలు,ముఖ్య కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కార్యకర్తలు హాజరు కావలసిందిగా ఆయన పిలుపునిచ్చారు

మూగ యువతి పట్ల సభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి సస్పెన్షన్



నవ తెలంగాణ కందనూలు

మూగ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సోషల్ ఉపాధ్యాయుడు మాసయ్యను జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, విధుల నుంచి శుక్రవారం సస్పెన్షన్ చేసినట్లు డిఇఓ గోవింద రాజులు తెలిపారు. బిజినపల్లి మండల కేంద్రం లోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మాసయ్య మూగ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కారణంగా సోషల్ ఉపాధ్యాయుడీని, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఉత్తర్వుల మేరకు సస్పెన్షన్ చేసినట్లు డీఈఓ గోవిందరాజులు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్

వనపర్తి : వృద్ధులకు, దివ్యాంగులకు కల్పించిన హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో హోం ఓటింగ్ అంశంపై సంబంధిత టీంలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్లే పరిస్థితిలో లేని వారికి, 85 ఏళ్ల పైబడిన వారికి, పీడబ్ల్యూడి ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిందని, కాబట్టి హోమ్ ఓటింగ్ ప్రక్రియను మే 3, 4 తేదీల్లో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు మండలాల వారీగా రూట్ చార్ట్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. హోం ఓటింగ్ నిర్వహించే సిబ్బంది అధికారిక హోం ఓటర్ల లిస్టును, ఎలక్షన్ మెటీరియల్‌ను సరిచూసుకోవాలన్నారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడానికి ముందే రాజకీయ పార్టీలకు, సంబంధిత ఓటరుకు, తహసీల్దార్లకు బీఎల్వో ల ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. ఓటరు ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం పోలీసు ఎస్కార్ట్ ఆధ్వర్యంలో డ్రాప్ బాక్సును సురక్షితంగా గమ్యస్థానానికి చేరవేయాలని చెప్పారు. సమావేశంలో ఇంఛార్జి డీ.ఆర్.డీ.వో నాగేంద్ర, హోం ఓటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేసవి ముగిసే నాటికి వంతెనల నిర్మాణాలు పూర్తవ్వాలి

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి



నవతెలంగాణ : వనపర్తి

వనపర్తి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల రహదారుల మధ్యన నిర్మిస్తున్న వంతెనల నిర్మాణాలను వేసవి కాలం పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖిల్లా ఘనపురం మామి డిమాడ- సల్కలాపురం మధ్యలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం రహదారులను అన్నింటినీ బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, వెంకట్రావు, ఖ్యామ వెంకటయ్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

ఓటు హక్కును కలిగిన ప్రతి ఓటరు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. స్వీప్ యాక్టివిటీ (ఓటరు అవగాహన కార్యక్రమం) లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం ఐడీఓసీ (సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయం) ఆవరణలో ముగ్గుల పోటీ (రంగోలి) కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల మహిళలు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత, ఆవశ్యకతను తెలిపే విధంగా రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలను సందర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాముఖ్యం ఉంద న్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకున్న నాయకుడిని ఎంచుకోడానికి ఓటు ఒక ఆయుధంగా ఉపయోగ పడుతు ందన్నారు. ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పి ప్రజల్లో అవగాహన కల్పించి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని స్వీప్ యాక్టివిటీ ద్వారా వివిధ కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ బాయి, అదనపు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి ..

అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డీ. ఓ సీ ప్రజావాణి హాల్లో ఇంజనీరింగ్, విద్యా శాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మరమ్మతులు, ఫ్యాన్ లు, మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యం, బోర్డులు తదితర ఏర్పాట్లు చేసుకునేందుకు ఒక సువర్ణావకాశం అని తెలిపారు. ఇప్పటికే కమిటీ లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని చాలా పాఠశాలల్లో కమిటీల ద్వారా పనులను గుర్తించి తీర్మానాలు చేసుకొని స్క్రుటిని పూర్తి అయిన వాటికి పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కమిటీల పేరున జాయింట్ బ్యాంకు అకౌంట్ తెరవడం జరిగింది కాని ఇంకొన్ని పాఠశాలల్లో పెండింగ్ లో ఉందన్నారు. ఇప్పటివరకు ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటి పై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు . మండల విద్యా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, స్కూల్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి త్వరగా పనులు గ్రౌండింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు . నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనిలో నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా అన్ని పాఠశాలలు ఆదర్శవంతంగా తయారు కావాలని అదేవిధంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు సిద్ధం కావాలని తెలిపారు. మండలాల వారీగా మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

ఆత్మకూర్ : ఆత్మకూరు ,అమరచింత మండలాల నుంచి శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్ గాడి కృష్ణమూర్తి ,అమరచింత మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు చుక్క ఆసి రెడ్డి, సర్పంచులు చుక్క లక్ష్మమ్మ, రామలింగమ్మ శ్రీనివాస్ రెడ్డి, చలవ రెడ్డి , సర్పంచులు, పీఏసీఎస్ డైరెక్టర్లు ,దాదాపు 100కు పైగా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,అమర చింత మండల అధ్యక్షులు మహేందర్రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో మూత్రశాలలు నిర్మించాలని వినతి



ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో మూత్రశాలలో నిర్మించాలని ఆత్మకూర్ సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, కమిషనర్ కువినతి పత్రాలు సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నాలుగు దిక్కులలో మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. చుట్టు గ్రామాల ప్రజలు వివిధ పనులు నిమిత్తం ,కొనుగోలు నిమిత్తం ఆత్మకూరు పట్టణానికి ప్రతిరోజు వస్తూ ఉంటారని, ముఖ్యంగా మహిళలకు దృష్టిలో ఉంచుకొని మూత్రశాలలో నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రాబర్ట్, నాయకులు శ్రీహరి, మోసే, సిఎస్ శెట్టి,లింగన్న, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులలో మేట్ల వ్యవస్థ కొనసాగించాలి

- జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు



వీపనగండ్ల : ఉపాధి హామీ పథకంలో మెట్ల వ్యవస్థను కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో తుమ్మలచెరువులో జరుగుతున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం క్రింద పనిచేస్తున్న కూలీల కు రెగ్యులర్గా కూలీ డబ్బులు రావడం లేదన్నారు. 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పనిచేస్తున్న కూలీలకు గిట్టుబాటు కూలి డబ్బులు రావడం లేదన్నారు. సమ్మర్ అలవెన్స్ లు, గంప,పార, గడ్డపార, పనిముట్లకు, డబ్బులు రావడం రావడం లేదని, రవాణా చార్జీలు రావడం లేదన్నారు. రైతుల పొలాలలో లెవలింగ్ పనులు చేపట్టడం లేదన్నారు. రైతులకు అవసరమైన పనులు చేపట్టడం లేదన్నారు. పని ప్రదేశంలో తాగునీరు, టెంట్ వసతులు వసతులు కల్పించడం లేదన్నారు. రోజు రోజు కూలి రూ. 600 వందలు చెల్లించాలని , వ్యవసాయ పనులు లేనందువలన ప్రతికూలికి వంద రోజులు లేదా జాబ్ కార్డు కి 200 వందల పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పనిముట్ల కోసం రోజుకు 20 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగం వీరయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి



వీపనగండ్ల : బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన వీపనగండ్ల గ్రామ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థాని కులు, గ్రామస్తులు తెలిపిన వివ రాల ప్రకారం.. చిన్నంబావి మం డలం వెలగొండ గ్రామానికి చెందిన ఎరుకలి స్వాములు(45) వీపనగండ్ల నుంచి గ్రామానికి వెళ్లే సందర్భంలో వీపనగండ్ల ,అమ్మాయి పల్లి మధ్యలో బైక్ పై వెళ్తున్న ఎరుకలి స్వాములు అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. ఎరుకలి స్వాములుకు భార్య సుజాత, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు

వాహనాల తనిఖీ



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని కొత్తకోట రోడ్డు నందు వైస్ జంక్షన్ దగ్గర శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై వెళ్లే వాహనాలను తనిఖీ చేసి వాటిలో డబ్బులు, మద్యం ఏమైనా ఉన్నాయని పరిశీలించారు. వాహనాల కాగితాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్ సిబ్బంది సురేందర్, రోశన్న, తదితరులు పాల్గొన్నారు.

అభియాన్ జనయాత్రలో నాయకులు

మదనాపురం : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన చలో అభియాన్ జన యాత్రకు శుక్రవారం మదనాపురం మండల నాయకులు భారీగా తరలివెళ్లారు. జిల్లా కేంద్రంలో చల్లా వంశీచంద్ రెడ్డి నామినేషన్ కోసం ఏర్పాటు చేసిన ర్యాలీతో పాటు కార్నర్ మీటింగులో నాయకులు పాల్గొని మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ అధ్వర్యంలో గజమాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల నాగన్న,మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్,మండల రైతు బందు మాజీ అధ్యక్షులు బక్షి హనుమాన్ రావ్,మండల ప్రచార కార్యదర్శి మన్యం కొండ,నాయకులు రామన్ పాడ్ శ్రీదర్ రెడ్డి,మహ్మద్ పాషా,ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆల

మదనాపురం : కొత్తకోట మండలం కానాయపల్లెలో జరిగిన వివాహ వేడుకలకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో పాటు మదనాపురం మండల జెడ్పీటీసీ మహానంది కృష్ణయ్య యాదవ్, నాయకులు కొత్తకోట, కానాయపల్లె, మదనాపురం మండలంలోని, తిర్మలాయపల్లె, నెల్విడి గ్రామాలలోని వివాహ వేడుకకు, పుట్టిన రోజు వేడుకకు హాజరయ్యారు.నూతన వధువులను,వరులను,చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా తదితరులుపాల్గొన్నారు.

మెమో నెంబర్ 1334 ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- కలెక్టరేట్ ఏవో, బీ డబ్ల్యు ఓలకు అంగన్వాడీల వినతి



వనపర్తి : రాష్ట్రంలో పనిచేస్తున్న సింగల్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ప్రభుత్వం విడుదల చేసిన 1334 మెమోను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు, జిల్లా సంక్షేమ అధికారి బీ డబ్ల్యు ఓ లక్ష్మి భాయ్ లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడారు. 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయంలో 24 రోజులు సమ్మె జరిగిందని, సమ్మె కాలంలో మంత్రులు అధికారులు చర్చించి టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. 60 సంవత్సరాల తర్వాత వీఆర్ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో లో ఇస్తామన్నారని గుర్తు చేశారు . కానీ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మెమో నెంబర్ 13 34 / ఐ సి డి ఎస్ /1/ 2024 తేదీ 3. 4 .2024న విడుదల చేసిందన్నారు. టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు 50,000 ,రిటర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని జీవో విడుదల చేశారని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వినపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సమ్మె సందర్భంగా నేటి మంత్రులు ఆనాడు ప్రతిపక్షంలో ఉండి అనేక హామీలు ఇచ్చారన్నారు. అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన హామీలు మార్చారన్నారు. కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మెమో నెంబర్ 1334 ఉపసంహరించుకొని టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, 60 సంవత్సరాల తర్వాత వీ.ఆర్.ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బీ. నారాయణమ్మ జిల్లా ఉపాధ్యక్షులు బీ .కవిత , వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షుడు జ్యోతి పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని వినతి



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రం 9వ వార్డు పరిధిలోని లక్ష్మీ నరసింహ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, ఆ సమస్యను పరిష్కరించాలని ఐద్వా నాయకులు, కాలనీ మహిళలు మున్సిపల్ కమిషనర్ను కోరారు. లక్ష్మీ నరసింహ కాలనీలో స్థానికంగా ఏర్పడిన నీటి సమస్యపై మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావును శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మీ మాట్లాడారు. తమ కాలానికి గతం మాదిరిగానే రెండు రోజులకు ఒకసారి అయినా నల్లాలకు వాటర్ వదలాలని కోరారు. లేదంటే అక్కడ తమకు పబ్లిక్ నల్ల పెట్టించాలని కోరారు.

మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా..

లక్ష్మీ నరసింహ కాలనీలో ఏర్పడిన తాగునీటి సమస్యను రోజు వాటర్ ట్యాంకులు పంపించడంతోపాటు మూడు రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తానని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు ఉమా, ఉపాధ్యక్షురాలు రేణుక, కమిటీ సభ్యులు పార్వతి, కాశమ్మ, జ్యోతి, సుశీల, రమీజా బేగం, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ..

వనపర్తి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ఎస్ వీరారెడ్డి, పెద్దమందడి పోలీస్ స్టేషన్, మోజర్ల ఎన్ హెచ్ 44 దగ్గర వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఒక వాహనం లో ఒక వ్యక్తి వద్ద రూ.53400/లు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో బుద్దారం చెక్పోస్ట్ దగ్గర ఒక వ్యక్తి నుంచి రూ. 1, 50,000/- సీజ్ చేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలలో మొత్తం రూ.2,53,400లు, 15 లీటర్ల మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపారు. లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదన్నారు.

ధ్యానం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- తహసీల్దార్ అబ్రహం లింకన్

మదనాపురం : రైతులు తాము పండించిన వరి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామంలో పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. గాలులతో పాటు సంభవించే వర్షాల వల్ల ధాన్యం తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు.కేంద్రాల్లో ఉండే యజమానులు రైతులకు మంచి నీటి వసతిని,నిలువ నీడ కోసం టెంటు ఏర్పాటు చేసి అవసరమైన వసతులను ఏర్పాటు చేయాలని వెల్లడించారు.దళారులకు అమ్మి రైతులు మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. అనంతరం మ్యాచర్ మిషన్లను పరిశీలించారు. కార్యక్రమంలో సింగిల్ విండో సిఈఓ బాలరాజు,రైతులు ఉన్నారు.

నర్సింగపురం వాసికి డాక్టరేట్



మదనాపురం : మండలంలోని నర్సింగపురం గ్రామానికి చెందిన బక్షి రవీందర్ రావుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిందని మదనపురం మండల కాంగ్రెస్ నాయకులు బక్షి హనుమాన్ రావ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేఖరులతో ఆయన మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర సహాయ ఆచార్యులుగా రవీందర్ రావ్ పనిచేస్తున్నరన్నారు. జంతు శాస్త్రంలో ఐసీఎంఆర్ ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ రఘునాథ రావు పర్యవేక్షణలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు యెక్క ఎగువ,దిగువన ఉన్న రిజర్వాయర్ లలో తిలాపియ చేప,మిగతా పెంపక చేపలపై కలిగించే ప్రభావం గురించి రవీందర్ రావ్ అధ్యయనం చేశారని,అందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ పి హెచ్డి పట్టాను ప్రకటించిందన్నారు.గత 26 సంవత్సరాలుగా వివిధ హోదాలలో విద్యా బోధన కొనసాగిస్తూ, వివిధ జర్నల్స్ లో 10పరిశోధన వ్యాసాలను ప్రచురించారని తెలిపారు. బక్షి రవీందర్ రావుకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పియ్య చిన్నమ్మ, అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారన్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల నాయకులు రవీందర్ రావును కలిసి సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల నాగన్న,మాజీ ఎంపిపి అక్కల మహదేవన్ గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ గిన్నె శ్రీనివాస్ రెడ్డి,మండల రైతు బందు మాజీ అధ్యక్షులు బక్షి హనుమాన్ రావ్,ప్రచార కార్యదర్శి మన్యం కొండ తదితరులు పాల్గొన్నారు.

బండరావిపాకులను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే



వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని రేవల్లి మండలం పునరావాస గ్రామమైన కొత్త బండరావి పాకుల గ్రామం పై ప్రత్యేక దృష్టిసారించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బండరావికాకుల గ్రామంలో గ్రామస్తుల నిర్మించుకున్న నూతన గృహప్రవేశాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని బాలస్వామి, రాజా పురం నరసింహ, రాంరెడ్డి, శివయ్య, రమేష్ ల గృహప్రవేశాలలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యశీల రెడ్డి,, సుల్తాన్, సురేష్ గౌడ్, రాజు, బాల్రెడ్డి, తిరుపతయ్య, సురేందర్, లింగస్వామి, శేఖర్, హోటల్ మల్లేష్ దెబ్బ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం ఆత్మకూరు అగ్ని మాపక కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని వివిధ షాపుల సముదాయాలలో అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలపై అగ్నిమాపక కేంద్రం అధికారి జే శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదాలు జరిగి నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు . ఈ కార్యక్ర మంలో అగ్నిమాపక సిబ్బంది సందీప్ రెడ్డి ,రాములు, నర్సింహారెడ్డి, భానుచందర్, వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | ఏప్రిల్ 20, 2024 | www.navatelangana.com

గిరిజన కూలీని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ కొల్లాపూర్

ముక్కిడి గుండం గ్రామంలో గురువారం రాత్రి 12 గంటల సమయంలో పాత్లావత్ భోజ్య తండ్రి భీమ్లా (50). కూలి పని చేసుకుంటూ వలస జీవనం కొనసాగించే వీరికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ అశోక్ ప్రభుత్వాన్ని ప్రకటనలో డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీ పని చేసుకుంటూ భార్యాభర్తలు ఇద్దరు కలిసి జీవనం కొనసాగిస్తూ ఉండేవారు అనారోగ్యంతో బాధపడుతూ పస్తులుండి జీవిస్తున్నారు. గ్రామా రైతులందరూ కూడా కన్నీరు మున్నీరు పెట్టుకున్నారు రేక్కాడితే గానీ డొక్కనిండని జీవనం కొనసాగిస్తూ బతుకు బండిని లాగుకుంటూ ముందుకు పోతున్నారు. వారి కుమారుడు రాజు కోడలు మన్నెమ్మ వలస పక్షులై బతుకుతున్నారు వారికి వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

అగ్ని ప్రమాదాల వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు స్థానిక జిల్లా కేంద్రంలోని "హిమాలయ ఫ్యామిలీ రెస్టారెంట్ లో "అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెస్టారెంట్ లో పనిచేసే వారికి, మేనేజ్మెంట్ కు, హఠాత్ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించామని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఐ.కృష్ణమూర్తి తెలిపారు. ఈ 2024 సంవత్సరంలో వేసవి ఎండలు 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. రద్దీగా ఉండే సినిమా హాలు, రెస్టారెంట్ లాంటి ప్రదేశాలలో కరెంటు, గ్యాస్ సిలిండర్ల వాడకం ఎక్కువగా ఉండటం, మరోవైపు మండే ఎండలతో తరచుగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్ని సిబ్బంది ఎం కురుమూర్తి డి నాగేష్ ఆర్ జగన్మోహన్ ఎండి మహమూద్ మొదలైన వారు పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

కోడేరు : కోడేరు మండల పరిధిలో పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. మండలంలో తనిఖీల్లో భాగంగా శుక్రవారం వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా 7క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. గోపాల్పేటకు చెందిన ఆటో డ్రైవర్ దేవరాజు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



మద్యం గోదాంను పరిశీలన



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఉమ్మడి జిల్లాలకు మద్యాన్ని సరఫరా చేసే మద్యం గోదాంని అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శి ంచారు. ఈ సందర్భంగా మద్యం గోదాంలో ఉన్న మద్య నిల్వలను, రికార్డులను పరిశీలించరు. మాట్లా డుతూ ఎవరైనా సారాయి అమ్మితే కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఇన్చార్జ్ డిఎం అబ్దుల్ వాసెఫ్ స్టోర్ ఆఫీసర్లు శివ మధు విజయలక్ష్మి ఎక్సైజ్ ఎస్ఐ బలిశ్వరి ఎక్సైజ్ సిబ్బంది ఆశీర్వాదం ప్రశాంతి ఉన్నారు.

నాటు సారా బెల్ట్ షాపులను తక్షణమే ఎత్తి వేయాలి



నవతెలంగాణ - కోడేరు

మండల కేంద్రంతో పాటు మండలం లో ని వివిధ గ్రామాల్లో విచ్చలవిడిగా వెలసిన అక్రమ మద్యం, నాట్ సారా బెల్టు షాపులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య కోడేరు మండల కార్యదర్శి శివ శంకర వరప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. విచ్చలవిడిగా బెల్టు షాపులు ఉన్నందున మద్యం ప్రియులు ప్రధానంగా యువకులు మద్యానికి బానిసలై ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవడమే గాక మహిళలను, ప్రజలను మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తూ నానా యాగి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలోని వివిధ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి బెల్టు షాపులను నిర్వహిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకొని పూర్తిస్థాయిలో ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు మెమొరండం అందజేశారు . ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శివశంకర వరప్రసాద్ తో పాటు డివైఎఫ్ఐ మండల నాయకులు పోల్సాని శ్రీశైలం, బద్దుల రాము, మిద్దె కార్తీక్ యువకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ప్రగతి సాధించాలి

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ వేశారు. శుక్రవారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాలరాజు, మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్ తో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని చేరుకొని ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. నామినేషన్ అనంతరం మీడియా పాయింట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో ప్రగతి సాధించామని బీడు భూములకు సాగునీటిని మళ్ళించామని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్టు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా మగ్దుమ్ ఎన్నిక

నవతెలంగాణ - ఉప్పునుంతల

తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షునిగా ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన మగ్దుమ్ ను జిల్లా రిజిస్టర్ ఫార్మసిస్టు సభ్యులు గురువారం హైదరాబాద్ లో ఎన్నికలు నిర్వహించి ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా ప్రజల ఆరోగ్య రక్షణకు రిజిస్టర్ ఫార్మసిస్టుల సంక్షేమానికి మరియు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అహర్నిశలు కృషి చేస్తానని నా మీద నమ్మకంతో ఫార్మసిస్టు సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిని సత్య నారాయణ గౌడ్ నియమించినందుకుగాను ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు.

మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి నేతల పరామర్శ..

నవ తెలంగాణ - వెల్దండ

వెల్దండ మండలం చెర్కూరు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ నరసింహా తండ్రి పురుగుల లింగయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు వేరు వేరుగా గ్రామానికి చేరుకొని లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన లింగయ్య మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి వెంట మాజీ ఎంపీటీసీ లు బీమయ్య, మధు సుదన్ రెడ్డి , యాదగిరి, మైసయ్య శ్రీను, కొండల్, లాలయ్య యాదయ్య, జంగయ్య, సైదులు, సతీష్ చలిచీమల,సుమన్ నాయక్, తదితరులు ఉన్నారు.



ఒక సెట్టు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

శుక్రవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక సెట్టు నామినేషన్ ను జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ కు దాఖలు చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ.. గతంలో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఎంపీగా అభ్యర్థిగా గెలిచి, ఈ ప్రాంత సమస్యలను ఏనాడు పార్లమెంటులో ప్రస్తావించలేదని, పైగా ఈ ప్రాంత అభివృద్ధి నిధులను పనులకు ఖర్చు చేయక, ఆ సొమ్మును దోచుకెళ్ళి ఢిల్లీ పెద్దలకు దార దత్తం చేసిన మోసకారి మల్లురవి అని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బానిసని తీవ్రంగా విరుచుకపడ్డారు. ప్రస్తుత పార్లమెంట్ మెంబర్ పి. రాములు పార్లమెంటులో సమావేశాలలో 220 రోజులకు పైగా పాల్గొని, ఈ ప్రాంత సమస్యలను పెద్దగా వినిపించలేకపోయారని అన్నారు. ప్రస్తుత బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత ప్రసాద్ గతంలో కల్వకుర్తి జడ్పిటిసిగా పనిచేసిన రోజుల్లో, అక్కడి ప్రజలు స్వయంగా వెళ్లి మా జెడ్పిటిసి కనిపించట్లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు పార్లమెంటు ఎలక్షన్ లో పోటీ చేయడానికి అర్హులే కారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, విద్యావేత్తగా, రాజకీయాలకతీతంగా హెూదాల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో, అఖిల భారత సర్వీసులలో ఉన్నత పదవిని త్యాగం చేసి రాజకీయాల్లోకి వచ్చి, ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఇలాంటి వారిని గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో తోడ్పడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్ఎస్పీ మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే పేద విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికుల కోసం పనిచేస్తానని పార్లమెంట్లో ప్రజా గొంతుకగా నిలిచి,ఈ ప్రాంత సమస్యలను లేవనెత్తి, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఈ నాగర్ కర్నూల్ గడ్డ తన అభివృద్ధికి ఎంతో తోడ్పడిందని ఈ ప్రాంతాన్ని ఎప్పటికీ తను మరువలేనని, విద్యాబుద్ధులు నేర్పినటువంటిదీ ప్రాంతమని, అచ్చంపేట గురుకుల కాలేజీలో చదువుకున్నానని ఈ ప్రాంత విద్యార్థులుతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. ఈరోజు నామినేషన్ దాఖలు చేయడానికి వస్తుంటే దారి వెంట పూర్వ విద్యార్థులు ఆహ్వానం పలికి,వారికి తోచిన తల కొంత సొమ్మును తన నామినేషన్ ఖర్చుల నిమిత్తం ఇచ్చి సహకరించారని, వారిని చూస్తే ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజ్-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జైపాల్ యాదవ్, యువ నాయకుడు, మాజీ మంత్రి కుమారుడు నాగం శశిధర్ రెడ్డి, రంగినేని అభిలాషరావులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల బియ్యం పక్కదారి...?

నవ తెలంగాణ -అచ్చంపేట



గిరిజన సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్ విద్యార్థుల బియ్యం సంబంధించిన వార్డెన్లు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మరో మూడు రోజులలో పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభం కారున్నాయి. అన్ని హాస్టల్లో విద్యార్థులు వారి వారి ఇండ్లకు వెళ్లిపోతారు. దీని ఆసరాగా చేసుకున్న హాస్టల్ వార్డెన్లు ఈ నెలకు సంబంధించిన బియ్యం కోటాను బ్లాక్ మార్కెట్ కు తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గంలో 10 గిరిజన ఆశ్రమ పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్లు , 10 ఎస్సీ సంక్షేమ హాస్టలు, మరో 10 గిరిజన సంక్షేమ శాఖ ఆస్తులు ఉన్నాయి. వీటి పరిధిలో నిరుపేద విద్యార్థులు వేలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో గల బియ్యం గోదాము నుండి అన్ని హాస్టళ్లకు బియ్యం సరఫరా అవుతుంటాయి. ఆయా హాస్టల్ వార్డెన్లు బియ్యం గోదాంకు వచ్చి వేలిముద్ర వేసి బియ్యం తీసుకపోవాల్సి ఉంటుంది. అయితే ఈ నెల 15, 16, 17 తేదీలలో కొందరు వార్డెన్లు బియ్యం గోదాంలో వేలిముద్ర వేసి వెళ్లారు. కానీ బియ్యం హాస్టల్ కు తీసుకు వెళ్లలేదని తెలిసింది. బియ్యం గోదాం ఇన్చార్జి , సిబ్బంది సమాచారం. ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. దీంతో అనేక



అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హాస్టల్లో వారీగా ప్రతి నెల ఎన్ని క్వింటాల బియ్యం సరఫరా అవుతున్నాయి...! ఎన్ని మిగులుతున్నాయి రికార్డు లలో నమోదు చేయాలి. హాస్టల్ వార్డెన్లు, బియ్యం గోదాం ఇన్చార్జి సిబ్బంది కుమ్మక్కై విద్యార్థుల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్న వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల బియ్యాన్ని పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉమామహేశ్వరుని సొమ్ము స్వాహా...?

నవ తెలంగాణ -అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వర స్వామి సొమ్ము స్వాహా చేస్తున్నారు.దినదినంగా అభివృద్ధి చెందుతున్న ఉమామహేశ్వరం దేవాలయంలో దేవుని సొమ్ముకు భద్రత కరువైంది. కంచ చేను మేసే చందంగా సిబ్బందే దేవాలయ ఆదాయాన్ని స్వాహా చేస్తున్నారు. గతంలో టెంకాయల వేలం పాట , లడ్డు, ప్రసాద్ విక్రయాల టెండర్ వేల డబ్బులు 20 లక్షల రూపాయలు టెండర్ దారుడు ఎగనాగం పెట్టారు. దేవాదాయ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు కానీ స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేయలేకపోయారు. అప్పటినుండి లడ్డు, ప్రసాద విక్రయాలు, కొబ్బరికాయలు విక్రయాలు దేవాలయం సిబ్బంది నిర్వహిస్తున్నారు. మళ్లీ ఇప్పుడు నిత్య అన్నదానం పర్యవేక్షణ చేసే సిబ్బంది 7 లక్షల రూపాయలు స్వాహా చేశాడని ఆరోపణలు ఉన్నాయి. నిత్య అన్నదానంలో భోజనం చేసిన భక్తులు తమకు తోచిన ఆర్థిక సాయం చేస్తుంటారు. దీనిని పర్యవేక్షణ చేసే వ్యక్తి రోజువారి వచ్చిన సొమ్మును సంబంధించిన బ్యాంకు ఖాతాలో జమ చేయవలసి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆ వ్యక్తి డబ్బులు వ్యక్తిగతంగా అవసరాలకు వాడుతూ దుర్వినియోగం చేశాడనేది విమర్శలు ఉన్నాయి. దేవాదాయ శాఖ పర్యవేక్షణ లేకపోవడం వల్ల సిబ్బంది ఇష్టానుసారంగా భక్తులు కానుక రూపంలో ఇచ్చిన సొమ్మును చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఏడు లక్షలు సహాయం చేసిన వ్యక్తిని ప్రస్తుతం విధుల నుండి తొలగించినట్లు తెలుస్తుంది. భక్తులు దేవాలయం అభివృద్ధి కోసం కష్టపడిన సొమ్మును కానుకల రూపంలో దేవాలయానికి ఇస్తుంటే అధికారుల నిర్లక్ష్యం కారణంగా సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ భక్తుల సొమ్మును నిర్వీర్యం చేస్తున్నారు. ఈ విషయంపై దేవాదాశాఖ అధికారులు స్పందించి స్వాహా చేసిన డబ్బులు రికవరీ చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ ను వివరణ కోరగా నిత్య అన్నదానంలో భక్తులు ఇచ్చిన కానుకలు ఏడు లక్షలు రూపాయలు స్వాహా అయినట్లు మా దృష్టికి వచ్చింది. వెంటనే అతని విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. కచ్చితంగా దేవుని సొమ్మును రికవరీ చేస్తాం.



బడుగుల వాణి పార్లమెంట్ లో వినిపించాలంటే... ఆర్ఎస్పీ గెలవాలి..

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..

వెల్దండ : బడుగు బలహీన వర్గాల వాణి ఢిల్లీ పార్లమెంటులో వినిపించలంటే నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో ఎంపీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డితో కలసి మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో గురుకుల కార్యదర్శిగా పనిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ బీఫామ్ అందజేయడం పట్ల జైపాల్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.చదువుకున్న వ్యక్తిగా , బడుగు బలహీన వర్గాల వ్యక్తిగా,పోలీస్ఉద్యోగిగా సమాజానికి సేవలు చేసిన వ్యక్తి రాజకీయాల్లోకి రావడం శుభ పరిణామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో గతంలో కంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజా రిటీ వచ్చే విధంగా గ్రామస్థాయి నుండి కార్యకర్తలు పనిచేసేందుకు సిద్ధమయ్యారన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో పేదలకు ఇబ్బందు లేనన్నారు.రాష్ట్రంలోని అన్ని నియో జకవర్గాలు కలిసే విధంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈనెల 25 నుండి మే 11 వరకు బస్సు యాత్ర చేపట్టనున్నట్లు జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. అలాగే రైతులకు కలిసేం దుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. త్వరలో రైతుల కల్లాలలో వరి రైతులను కలిసేందుకు నియోజకవర్గాల పర్యటనలు చేయనున్నట్లు జైపాల్ యాదవ్ తెలిపారు. శనివారం ఆమనగల్లు శ్రీలక్ష్మి గార్డెన్ లో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి , పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నట్లు జైపాల్ యాదవ్ తెలిపారు. సమావేశంలో కల్వకుర్తి మున్సి పాలిటీ చైర్మన్ సత్యం, నాయకులు భాస్కర్ రావు ,దశరత్ నాయక్ , విజయ్ గౌడ్, పత్యా నాయక్, అర్జున్ రావు, వెంకటయ్య గౌడ్, ఎంపిటిసిలు వెంకటయ్య, రాములు, శేఖర్, నిరంజన్, శ్రీనివాస్ యాదవ్, పాల్గొన్నారు.



తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ -అచ్చంపేట

గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులకు సూచి ంచారు. శుక్రవారం లింగాల మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ ల పదవీకాలం పూర్తి అయ్యింది. ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమి ంచడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కరి ంచాలని సూచించారు.అధికారులు తమ బాధ్యత లను సక్రమంగా నిర్వర్తిస్తూ,గ్రామాలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఎండలు తీవ్ర రూపం దాల్చుతు ండడంతో ఉదయం ఎండ ప్రారంభం కాకముందే పనులు ప్రారంభించాలని, కూలీలకు పనులు జరుగుతున్న చోట త్రాగునీరు నీడ వసతి కల్పించాలన్నారు.జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డ్ కల్పించి, ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అధికా రులకు సూచించారు.నర్సరీలో మొక్కల పెంపకం పనుల పట్ల శ్రద్ధ వహిస్తూ వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ లక్ష్యం సిద్ధించే విధంగా నర్సరీలలో మొక్కల పెరుగుదలకు జరిగేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లోఎంపీపీ లింగమ్మవైస్, ఎంపీపీ నారాయణ గౌడ్, ఎంపీడీవో ఆంజనేయులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల కేంద్రంలోని పూల మల్లారెడ్డి గార్డెన్స్ లో మండల కేంద్రానికి చెందిన కరుణాకర్ రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు శుక్రవారం నూతన దంపతులైన సంగీత కార్తీక్ రెడ్డి లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామానికి చెందిన రాకేష్(చిత్రనాథ్) ఆహ్వానం మేరకు రాకేష్ తమ్ముడు రవీంద్ర రాధిక వివాహానికి హాజరై నూతన నూతన ఆశీర్వదించారు. ఆయన వెంట జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి దండు నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవుసలకుంట గ్రామ పెద్దలు రంగినేని శ్రీనివాస్ రావు, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బి శ్రీనివాసులు , పెద్దకొత్తపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ డి బాలస్వామి, పెద్దకొత్తపల్లి మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లోకి నేని లక్ష్మణరావు, గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్నచర్ల గ్రామ ఎంపీటీసీ డి . రవికుమార్, దేవుని తిరుమలాపూర్ గ్రామ ఎంపిటిసి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చింతకుంట శ్రీనివాస్ యాదవ్, ముష్టి పెల్లి గ్రామ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి గేదె మృత్యువాత

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ప్రతాపకార పాముల గ్రామంలో వ్యవసాయ పొలంలో మేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై గేదె మృతి చెందినట్లు బాధితుడు మల్లెల బంగారి తెలిపారు. గేదె విలువ 60,000 ఉంటుందని గేదె పలతో తమ కుటుంబానికి ఆసరాగా ఉండేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా బాధితునికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించాలని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మెరుగు రాజు ప్రభుత్వాన్ని కోరారు.

నా అభివృద్ధి చూసి ఓర్వలేక దాడి చేశారు..

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి.

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండలంలో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజాదరణ పొందుతున్న తరుణంలో కొంతమంది చూసి ఓర్వలేక ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా కొంతమంది ఉద్దేశపూర్వకంగా తన కారుపై దాడికి పాల్పడ్డారని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ.. శ్రీరామనవమి రోజు రాత్రి కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి శోభయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని ముగించుకొని వెళ్ళిపోయిన తర్వాత ఊరుకొండ పేట నుండి సంతోష్ రెడ్డి తన అనుచరులతో కలిసి కారులో బయలుదేరగా ఊరుకొండ పేట గ్రామపంచాయతీ వద్ద రోడ్డుకు అడ్డంగా పెట్టిన డీజే ను తొలగించాలని నిర్వాహకులను కోరారు. దానికి కొంతమంది ఉద్దేశపూర్వకంగా దుర్భాషలాడుతూ గొడవకు దిగారు. కొంతమంది కాంగ్రెస్ పెద్దలు సమస్యను అక్కడే సద్దుమనిగేలా చేశారు. ఈ సంఘటన మనసులో పెట్టుకున్న అదే గ్రామానికి చెందిన అంబు అలియాస్ అమీర్, మసూద్, అమీర్ బామ్మర్ది ఆసిఫ్, నయీమ్ కొంతమందితో కలిసి ఉరుకొండ పేట గ్రామ శివారులోని శివాజీ విగ్రహం వద్ద కాపు గాసి సంతోష్ రెడ్డి కారు అక్కడికి చెరుకాగానే నానా బూతు మాటలు తిడుతూ కారుకు అడ్డంగా వచ్చి కారుపై రాళ్లతో దాడి చేసి చంపుతామని బెదిరించడంతో సంతోష్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంతోష్ రెడ్డి కోరారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారని ఆయన అన్నారు.

వివాహ వేడుకల్లో చింతలపల్లి జగదీశ్వరరావు.

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వర్ రావు శుక్రవారంమండలం పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల కురుమయ్య ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని వాసవి పంక్షన్ హల్ లో కొత్తపేట గ్రామ అధ్యక్షులు రాకేష్ ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతనవదువరులు రవీంద్ర సాగర్ రాధికలను అక్షింతలు వేసి ఆశీర్వాదిం చారు.అదేవిధంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పోల మల్లారెడ్డి పంక్షన్ హల్ లో వివాహ వేడుకల్లో పాల్గొని నూతనవదువరులు సంగీత కార్తీక్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వధించారు. ఆయన వెంట పెద్దకొత్తపల్లి మండల మాజీ మరియు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభిమాన జనయాత్రకు తరలిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ - ఊరుకొండ

మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్న శుభ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభిమాన జనయాత్రకు ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మగొని వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, చంద్రయ్య, బాలస్వామి, మండల కోఆర్డినేటర్ విష్ణు, ఎండి ఆరిఫ్, రఫిక్, గణేష్, శివకుమార్, సంగప్ప, శ్రీశైలం, కాజా, విజేందర్, దయాకర్, భాస్కర్, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

21న కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కార అవార్డు ప్రదానం

నవతెలంగాణ కందనూలు

నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సీపీఎం సీనియర్ నాయకులు కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కార అవార్డు ప్రదాన కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్ లో నిర్వహిస్తున్నట్లు సాహిత్య సంస్థ అధ్యక్ష కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య పి.వహీద్ ఖాన్ లు తెలిపారు. ఈ అవార్డు సాహిత్యంలో కథల విభాగంలో 2023 సంవత్సరం అవార్డుకు గాను హైదరాబాద్ కు చెందిన ప్రముఖ రచయిత్రి స్ఫూర్తి కందివనం రచించిన డిమ్కి కథలసంపుటికి ఈ అవార్డును ఎంపికచేసినట్లు తెలిపారు. ఈ అవార్డు 21.ఉదయం ఆదివారం 10గంటలకు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న ,తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు కే ఆనందచారి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ ,సిపిఐ రాష్ట్ర నాయకులు హెచ్ ఆనంద్ జి నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవార్డు కార్యక్రమానికి కవులు సాహిత్య అభిమానులు విద్యార్థులు కథా రచయితలు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని సుబ్బయ్య వహీద్ ఖాన్ లు కోరారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
శనివారం | ఏప్రిల్ 20, 2024 | www.navatelangana.com

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్థానిక వివేకానంద చౌరస్తాలో అక్షయ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం డాన్స్ మాస్టర్ రక్షను టీవీవీ జిల్లా సమన్వయకర్త మహేష్ గౌడ్, సీఆర్పీ శివకుమార్, బీజేపీ నాయకులు ఎం. అశోక్, టప్ప వెంకటేష్, రాఘవేందర్ తో పాటు మిత్రులు ఘనంగా పూలమాలశాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షయ్‌కుమార్ గత రెండు నెలల నుంచి చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నృత్యం నేర్పించారని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు కళలలో రాణించి గ్రామానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు

గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక



ఊట్కూర్ : ఈ ఏడాది జరిగిన తెలంగాణ గురుకుల 5 వ తరగతి ప్రవేశ పరీక్ష లో మొదటి విడత లో మండలంలోని అవుసలోపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ప్రవేశం కాబోతున్న విద్యార్థుల వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డేమాన్ మౌనిక ,కర్ణర్యపొల్ల శ్రీనిత్య , బిళ్ళకల్ల భార్గవి ,మాస్టర్ ముక్కపల్లి ప్రకాష్ లకు పాఠశాల నుంచి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించి వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి విజయానికి కారణమైన తోటి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఓటర్ అవగాహన ర్యాలీని..
ప్రారంభించిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన ర్యాలీని కలెక్టర్ కోయ శ్రీ హర్ష జెండా ఊపీ ప్రారంభించారు. ర్యాలీలో కళా బృందం ఆలపించిన ఓటరు చైతన్య గీతాల మధ్య ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ శాసన్ పల్లి రోడ్డు, మున్సిపల్ పార్క్ మీదుగా టీచర్స్ కాలనీ, నాగుల కట్ట వరకు చేరుకుంది. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థులైన నాయకులను ఎన్నుకునేందుకు ఓటు వేయాలని కోరారు. స్వీప్ కార్యక్రమ నోడల్ అధికారి, జెడ్పీ ఇన్ చార్జి సీఈవో జ్యోతి మాట్లాడుతు ఓటు హక్కు వినియోగంలో యువత, ముఖ్యంగా మహిళలు ముందు ఉండాలని సూచించారు. మహిళలు ఓటు వేయడమే కాకుండా రాజకీయాల్లోనూ రాణిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు డబ్బు, మద్యం, ఇతర ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత, తహసిల్దార్ రాణా ప్రతాప్, డీటీ నారాయణ,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల ఆర్పీలు, చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్‌క్యాంప్‌లు ఏర్పాటు చేయాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఈ వేసవి సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు (ప్రేరణా తరగతులు) నిర్వహించేందుకు కార్యాచరణను రూపొందించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీకి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ వేసవి శిబిర కార్యాచరణపై చర్చించారు. ఈ వేసవి సెలవులు 45 రోజుల పాటు జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున ఎంపిక చేసి ఈ ప్రేరణ తరగతులకు రోజు పంపించేలా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి అవగాహన కల్పించాలన్నారు. ప్రేరణ తరగతులు నిర్వహించే ప్రాంతాలలో స్థానికంగా ఉన్న గణితం, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ లో నిర్వహించే ప్రేరణా తరగతుల మాదిరిగా ఈ సారి ముందస్తుగా నిర్వహించాలని సూచించారు ఈ సమావేశంలో విద్యా శాఖ అధికారులు చంద్రకాంత్, శ్రీనివాస్, సాగర్, నాగార్జున రెడ్డి, రమేష్, రవికుమార్ పాల్గొన్నారు.

అభ్యర్థులు ఖర్చుల నమోదు చేయాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్



జోగులాంబ గద్వాల : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజ కవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరభ్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన సౌరభ్ శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లాలో పర్యటించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఎస్ ఎస్ సి అకౌం టింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదే శించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు. అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవేన్సు కమిటీ సెంటర్, మీడియా సెంటర్ లను వ్యయ పరిశీ లకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చెసిన స్క్రీన్లు పర్యవేక్షించారు. ఎంసీఎంసీ ద్వారా ఎన్నికలలో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా రోజు వారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియా పై పటిష్టంగా నిఘా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు , ఆర్.డీ.ఓ రామ్ చందర్ , అదనపు ఎస్పీ గుణశేకర్, అన్ని టీంల నోడల అధికారులు, ఎంసీఎంసీ టీం , అకౌంటింగ్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి రథోత్సవం

ధరూర్ : గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా తిక్క వీరప్ప మఠము స్వామివారి రథోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని రథోత్సవానికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సద్గురు తిక్క వీరప్ప మఠము రథోత్సవాన్ని ఎమ్మెల్యే లాగారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి సందర్భంగా సద్గురు తిక్క వీరప్ప మఠం స్వామివారి జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా గ్రామంలో అందరూ కలిసిమెలిసి జరుపుకొని పండగ వాతావరణం నెలకొల్పారన్నారు. ప్రతిఒక్కరూ గ్రామంలో ఉత్సవాలు జాతరలు దేవర్ల పండగలు ఏ విధంగా ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాగిరెడ్డి , నరహరి, శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఉరుకుందు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, భగవంతు, సత్య రెడ్డి, వెంకటన్న గౌడ్, శ్రీధర్, చంద్రశేఖర్, యుగంధర్ గౌడ్, టీచర్ గోవిందు, జంగిలప్ప, గోపి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

సమస్యల వలయంలో..కంచుపాడు

- విద్యుత్ దీపాలు వెలుగక.. అంధకారంలో గ్రామం
- అవస్థలు పడుతున్న గామస్తులు
- పట్టించుకోని అధికారులు





ఉండవల్లి : మండలంలోని కంచుపాడు గ్రామం సమస్యలకు నిలయంగా మారింది. గ్రామంలో నిత్యం చెత్త సేకరణ , వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీలు శుభ్రం కీలకం. వీటిని నిత్యం పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ చేయాల్సి ఉంది. బదిలీల అనంతరం పంచాయతీ కార్యదర్శులు విధులకు సక్రమంగా హాజరుకావడంలేదు. దీంతో గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఉండవల్లి మండలంలోని కంచిపాడు గ్రామంలో రోడ్లను శుభ్రం చేయడం , చెత్త సేకరణ, వీధి దీపాలు, డ్రైనేజీల శుభ్రం తదితర సమస్యలు దర్శనమిస్తున్నాయి. గ్రామంలో పారిశుధ్య కార్మికులు ఉన్న గ్రామాన్ని శుభ్రం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. దీంతో గ్రామంలో కంపుకొడుతోంది. పంచాయతీ కార్యదర్శి రెండు గ్రామ పంచాయతీలో విధుల నిర్వహణ ఉండడంతో కంచుపాడుకు సక్రమంగా రావడం లేదని స్థానికులు విజయలక్ష్మి సుధాకర్ ఆచార్య తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు వెలిగించాలని పంచాయతీ కార్యదర్శి తెలిపిన పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. రాత్రి సమయంలో గ్రామం మొత్తం అంధకారంలో మగ్గుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

సక్రమంగా అందని వేతనాలు..

పారిశుధ్య కార్మికులు గ్రామంలో ఇద్దరు ఉన్న జీతాలు సక్రమంగా చెల్లించడం లేదని, గ్రామాన్ని శుభ్రపరచడంలో అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో పారిశుధ్య కార్మికులు పనులపైన దృష్టి పెట్టని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

వెలగని వీధి దీపాలు..

కంచుపాడు గ్రామంలో మూడు నెలల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో వీధిదీపా లేక రాత్రి వేళలో బయటికి వెళ్లాలంటే భయపడుతున్నట్లు స్థానికులు లక్ష్మి సుధాకర్ ఆచార్య పేర్కొన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలు వెలిగించాలని కోరుతున్నారు.

రోడ్డుపైనే మురుగు..

డ్రైనేజీ లేకపోవడంతో రోడ్లపైనే మురుగు పారుతోంది.ఎండాకాలమైనా సరే ఆ రోడ్డు ఎప్పుడు దుర్గంధంతోనే ఉంటుంది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని కాలనీవాసులు వాపోతున్నారు.

బస్సు సౌకర్యం కరువు..

ఇక్కడ గ్రామానికి బస్ సౌకర్యం లేక గ్రామ ప్రజలందరూ వైద్యం, విద్య తదితర పనుల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లాలన్న ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

గ్రామంలో జమ్మలమ్మ సందడి..

కంచిపాడు గ్రామంలో మంగళ, శుక్రవారాల్లో జమ్ములమ్మ ఉత్సవాలు దూరప్రాంతాల నుంచి లక్షల మంది ఇక్కడ వచ్చి పూజలు చేసుకుని వెళ్తుంటారు. జంతుబలి, ప్రత్యేక పూజలు, అమ్మవారికి నైవేద్యం తదితర వంటి కార్యక్రమాలు సాయంత్రం వరకు నిర్వహించుకొని. ప్లాస్టిక్ కవర్లో చెత్త చెదారమంతా ఇక్కడే పాడేసి వెళ్తుంటారు. వాటిని శుభ్రపరచడంలో గ్రామపంచాయతీ, ఉన్నతా ధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సమస్య మరింత జఠిలమైంది. గ్రామం అపరిశుభ్రతగా మారి వ్యర్థ పదార్థాలతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఈగలు ,దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలకి దారితీస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జమ్ములమ్మ ఉత్సవాలకు వచ్చే భక్తులు ఇక్కడ పరిసరాలను శుభ్రంగా మారుస్తున్నా వారికి ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో. ఎక్కడబడితే అక్కడ టెంట్లు వేసుకుని కార్యక్రమాలు ముగించుకొని వెళుతుంటారు. ఆలయం కమిటీ ఉన్న పట్టించు కోవడం లేదని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు, పాలకులు స్పందించి కంచుపాడులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైద్య కళాశాలలో మౌలిక వసతులు పూర్తి చేయండి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అవసరమైన మౌలిక వసతులను ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును నిశితంగా పరిశీలించారు. పిడియాట్రిక్ వార్డ్, పురుషుల , స్త్రీల మెడికల్ వార్డ్, ఓపీ, ఎమర్జెన్సీ వార్డు, ల్యాబ్, ఫార్మా వంటి ప్రతి విభాగానికి వెళ్లి అక్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి రెండవ అంతస్తులో కొత్తగా చేపట్టిన నిర్మాణపు పనులను గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో సౌకర్యాలు, కాలేజీ ఏర్పాటుకు అవసరమైన ప్రయోగశాలలు, అధ్యాపక బృందం, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు ఔట్ పేషంట్లకు చికిత్స , ఆపరేషన్లకు అవసరమయ్యే పరికరాలు , మౌలిక సదుపాయాలు (ఎన్.ఎం.సీ) జాతీయ వైద్య మండలి ప్రకారం చెక్ లిస్టు తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంత మంది డాక్టర్లు, సీనియర్ రెసిడెంట్స్ , టుటార్లు ఉన్నారని అడిగి తెల్సుకున్నారు. ప్రతి డాక్టర్ ఎన్.ఎం.సీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, హాజరు రిజిస్టర్ డిపార్ట్మెంట్ వారిగా ఉండాలని, బయోమెట్రిక్ ప్రతి ఒకరూ వేయాలన్నారు. ఆసుపత్రిలో ఉన్న పరికరాలు సరిగా పని చేస్తున్నాయా లేదా చెక్ చేసుకోవాలన్నారు. అవుట్ పేషెంట్స్ , ఇన్ పేషెంట్స్ ఎంత మంది ఉన్నారో అడిగి తెల్సుకున్నారు. పేషంట్స్ ఆసుపత్రిలో ఎప్పుడు అడ్మిట్ అయ్యారని సంబంధిత చెక్ లిస్ట్ ను తయారు చేయాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, పెయింటింగ్, మరమ్మతులు ఏమైనా ఉంటే సరిచేయలన్నారు. కార్యక్రమంలో మెడి కల్ కళాశాల ప్రిన్సిపాల్ పార్వతి, సూపరిం టెండెంట్ కిషోర్ , టీ.ఎస్.ఎం.ఐ.డీ.సీ ఈఈ జైపాల్‌రెడ్డి, ఎ.ఈ రహీమ్, వైద్య బృందం పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన మొండి బాలరాజు పైన నేర నిరూపణ అయినందున యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే 15 జూన్ 2022న మృతుని భార్య అయిన మొండి కాశమ్మ పెదకడుమూరు గ్రామం నర్వ మండలం, నారాయణపేట జిల్లా. ప్రస్తుతం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీనగర్ షేక్ పేటలో తన భర్త మొండి శ్రీను హైదరాబాదులో ఆటో నడుపుకుంటు నేను కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంటిమి. తన భర్తకు నేరస్తుడైన మొండి బాలరాజ్ పెద్దకొడమూరు గ్రామంలో వ్యవసాయ పొలం ఉన్నది. ఇద్దరి మధ్యలో భూమిని కొలవగా నా భర్తకు భూమి ఎక్కువగా వచ్చిందని 11 జూన్ 2022న నేరస్తుడు ఫోన్ చేసి భూమి విషయం మాట్లాడుదాం రమ్మన్నాడని నాతో చెప్పి పెదకడుమూరు గ్రామానికి వెళ్లగా పెద్దల సమక్షంలో మాట్లాడదాం అని చెప్పగా పెద్ద మనుషులు పండుగ తర్వాత మాట్లాడదామని చెప్పారు.14 జూన్ 2022న రాత్రి 9 గంటల 45 నిమిషాలకు మృతుడు తన చెల్లెలు అయిన అనిత ఇంటి ముందు మంచంపై కూర్చుని అన్నం తింటుండగా నేరస్తుడు రోకలి బండ తీసుకొని వెనుక నుంచి వచ్చి తల పైన రెండుసార్లు కొట్టగా మృతుడు చనిపోయినాడు, అని అనిత నాకు ఫోన్ చేసి తెలుపగ నేను నర్వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. అప్పటి ఎస్ఐ ఎం.విక్రమ్ కేసు నమోదు చేశారు. ఈ కేసుని అప్పటి మరికల్ సీఐ రామ్ లాల్ కేసును పరిశోధించి నేరస్తునికి వ్యతిరేకంగా 18 మంది సాక్షులను విచారించి నేరస్తుని పై చార్జ్‌షీటు కోర్టులో వేయగా ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ 14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా ప్రస్తుత మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం నర్వ ఎస్ఐ కుర్మయ్య, కోర్టు డూటీ ఆఫీసర్ వేణుగోపాల్ సాక్షులకు సమన్సు అందజేశారు. బాలకృష్ణ కోర్టులైజన్ ఆఫీసర్, కోర్టుపిసి విజయ్ కుమార్ సహకరంతో సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో హాజరు పరచగా నేరస్తునిపై నేరం రుజువై శుక్రవారం శిక్ష ఖరారైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ నేరస్తునికి శిక్ష పడటంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అప్పటి సీఐ రామ్ లాల్, ప్రస్తుత సీఐ రాజేందర్ రెడ్డి, అప్పటి ఎస్సై విక్రం, ప్రస్తుత ఎస్సై కురుమయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు వేణుగోపాల్, విజయ్ కుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణలను ఎస్పీ అభినందించారు. త్వరలో రివార్డు అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు



నారాయణపేటటౌన్‌లో..

నారాయణపేటటౌన్ : మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వంశీ చంద్ రెడ్డి శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొని మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసినట్లు పేట మాజీ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ నుంచి తెలంగాణ చౌరస్తా కార్నర్ వరకు భారీ ర్యాలీతో బయలుదేరి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కార్యక్రమానికి నారాయణపేట జిల్లా, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ,మహబూబ్ నగర్ నియోజ కవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిన నాయకులు..

ఊట్కూర్ : మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీధర్ రెడ్డి నామినేషన్ వేసి కార్యక్రమానికి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు ఉన్నారు.

మక్తల్ :మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చల్లా వంశీ చందర్ రెడ్డి నామినేషన్ పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీచందర్ రెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో మీటింగ్, ర్యాలీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తరలిన వారిలో నాయకులు ఆనంద్ గౌడ్ ,ఏ .రవికుమార్, కావలి తాయప్ప, వాకిటి శ్యామ్ ,మిస్కిన్ నాగరాజు, కల్లూరి గోవర్ధన్, అసముద్దీన్, వాకిటి కృష్ణ, వడ్డే బాలరాజ్, నర్సింగ్, బురాన్ తదితరులు ఉన్నారు



ఊట్కూర్‌లో..



మక్తల్‌లో..

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

నర్వ : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నర్వ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని శనివారం ఉదయం 11:00 గంటలకు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన నర్వ మండల కేంద్రములో నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ నర్వ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తో పాటు ఆయా నియోజవర్గాల శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, అంజయ్య యాదవ్, పట్నం నరేందర్ రెడ్డిలు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.నర్వ మండల బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

నారాయణపేటటౌన్ : నారాయణపేటపట్టణంలో శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు 11. కే.వీ. ఫీడర్ మరమ్మతుల పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదగిరి రోడ్ ఫీడర్ కింద సత్యనారాయణ టెంపుల్ రోడ్, సత్యనారాయణ టెంపుల్ ఏరియా , పగిడిమర్రి రోడ్, డంపింగ్ యార్డ్ , యాద్గిరి రోడ్ , జయశంకర్ , వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజ్ బ్యాక్ సైడ్ శాతవాహన కాలనీ ఎస్సీ కాలనీ పళ్ల హనుమాన్ టెంపుల్ ఏరియా గురుకుల స్కూల్‌రోడ్ తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

వివాహ వేడుకల్లో ..
కాంగ్రెస్ నాయకులు

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గంలో జరిగిన వివాహ వేడుకల్లో .కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంబడి ధరూర్ మండల కాంగ్రెస్ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, పాగుంటా సోంశేఖర్ రెడ్డి, సద్దనొంపల్లి గోపాల్ , అలూర్ వెంకట్రములు , జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్, మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

బండారోత్సవంలో అరుణ

ఊట్కూర్ : మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో కురువ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ, కలిమెర లింగేశ్వర స్వామి బండారోత్సవంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె అందరూ బాగుండాలని, ఆనందంగా జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించేలా ఆశీస్సులు అందజేయాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండయ్య, ఆశప్ప , మాజీ ఎంపీటీసీతో పాటు కురువకులస్తులు పాల్గొన్నారు

నాణ్యతగా వరి ధాన్యం తీసుకురావాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర రావాలంటే పండించిన వరి ధాన్యాన్ని నాణ్యతగా తీసుకురావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎస్.పుష్పమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కోసిన వెంటనే మార్కెట్ యార్డ్‌కు తీసుకోని రాకుండా మట్టి పెడ్డలు, తాలు, తదితర గింజలు ఏమి లేకుండా శుభ్రం చేసి ఆరబెట్టుకొని మార్కెట్ యార్డ్‌కు తీసుకొని వస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కవాతు : ఎస్ఐ

మరికల్ : మండలంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ మురళి తెలిపారు. మరికల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన జిన్నారం, బుడ్డగాని తండా గ్రామాలలో ఎస్సై మురళిలి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు శుక్రవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు..

మాజీ సర్పంచ్ భౌతికకాయానికి..
నివాళులర్పించిన ఎమ్మెల్యే

ఊట్కూర్ : మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భౌతికాయాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంబడి మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ఊట్కూర్ మాజీ సర్పంచ్ రెడ్డి కావాలి తాయప్ప , కాంగ్రెస్ నాయకులు కథలప్ప గ్రామస్తులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కటికెల చెన్నయ్య కూతురి వివాహం కల్వకుర్తి పట్టణంలో కేసీఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య శ్రీశైలం యాదవ్, రాఘవేందర్ గౌడ్, మల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ

నవ తెలంగాణ వెల్దండ



మండలంలో ఏకకాలం చోరీల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు ఉన్నారు. శుక్రవారం వెల్దండ పోలీస్ స్టేషన్ ను డిఎస్పి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని గల రికార్డులను డిఎస్పీ పరిశీలించారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందజేయాలని సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఐ , ఎస్ఐ లను ఆదేశించారు . డిఎస్పీ వెంట సిఐ విష్ణువర్ధన్ రెడ్డి , ఎస్సై రవి , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అకాల వర్షం.. రైతన్నకు నష్టం



నవతెలంగాణ మరికల్

మరికల్ మండలంలో పూసల్ పహాడ్ గ్రామంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి బొప్పాయి తోట, మామిడి తోట, తీవ్ర నష్టం కలిగింది. పూసల్ పహాడ్ గ్రామానికి చెందిన రైతు బసిరెడ్డి బొప్పాయి తోట మొత్తం విరిగిపోవడం వల్ల సుమారుగా 5 లక్షల నష్టం సంభవించిందని తెలిపాడు. అదే గ్రామానికి చెందిన కొల్లంపల్లి లింగారెడ్డి నాలుగు ఎకరాలలో మామిడి తోట వేశారు. వర్షానికి మామిడికాయలు నేల పాలు అయ్యాయి. సుమారుగా రెండు లక్షల నష్టం వాటిల్లిందని రైతు తెలిపాడు. మొత్తం నేల పాల అయిందని లబోదిబోమని అన్నాడు. అకాల వర్షం వచ్చి తోటలు పొలాలు తీవ్ర నష్టం సంభవించినప్పటికీ అధికారులు మాత్రం రాలేదని రైతులు వాపోయారు. అకాల వర్షానికి దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

వివాహ వేడుకల్లో హీరా సింగ్‌నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా విధంగా మండలం లోని ఎంఆర్‌జీ గార్డెన్‌లో నిర్వహించిన కేతావత్ రంజిత్ నాయక్ రిసెప్షన్ వేడుకలో హీరాసింగ్ నాయక్ కుటుంబ సభ్యులతో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గోలి



నవతెలంగాణ-ఆమనగల్

నియోజకవర్గంలోని చెర్యాక్ గ్రామానికి చెందిన పురుగుల లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీని వాస్ రెడ్డి లింగయ్య మతదేహాన్ని సంద ర్శించి నివాళ్లులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య, స్థానిక నాయకులు మైసయ్య, శ్రీను, కొండల్, లాలయ్య, యాదయ్య, జంగయ్య, సైదులు, చలిచీమల సతీష్, సుమన్ నాయక్ పాల్గొన్నారు.

బీజేపీ అధికార ప్రతినిధిగా బీర్ల శ్రీనివాస్


నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీజేపీ అభివృద్ధికి కార్యకర్తలు మరింతగా కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు రాములుగౌడ్ తెలిపారు. జన్వాడ గ్రామానికి చెందిన బీర్ల శ్రీనివాస్‌కు బీజేపీ మండల అధికార ప్రతినిధిగా మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డిలతో కలిసి ఆయన శుక్రవారం నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అధికార ప్రతినిధిగా నియమించిన పార్టీ మండల అధ్యక్షుడు రాములు గౌడ్‌తో పాటుగా పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు కుమార్, హరీష్ తదితరులున్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఆత్మీయ విరాళం అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు నామినేషన్ ఫీజు కోసం ఆర్ఎస్‌పీ సపోటర్స్ పోగు చేసిన ఆత్మీయ విరాళం అందజేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి శుక్రవారం ఆమనగల్ మీదుగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వెళ్తున్న ప్రవీణ్ కుమార్ రూ.17,500లు అందజేశారు. పార్టీలకు అతీతంగా నామినేషన్ ఫీజు కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు ఫోన్ పే, గుగూల్ పే ద్వారా ప్రతి ఒక్కరి నుంచి సేకరించిన ఒకే ఒక్క రూపాయిని పోగు చేసి ఆయనకు అందజేసినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, సీనియర్ నాయకులు రఘు, రమేష్, శివకుమార్, ప్రసాద్, విఠాయిపల్లి రమేష్, ప్రవీణ్, శంకర్, మహేష్, వరుణ్, రోహిత్, కిరణ్, సిద్ధూ, రాజు, జగన్, చెన్నయ్య పాల్గొన్నారు.



మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా లారెల్స్ డే వేడుకలు

నవ తెలంగాణ- అలంపూర్



అలంపూరు మాంటిస్సోరి పాఠశాలలో శుక్రవారం లారెల్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2023-23 విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి బహుమతులు ప్రధానం చేశారు.ఈ వేడుకలో భాగంగా బెస్ట్ స్టూడెంట్ అవార్డులు, అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు, ఫిజిక్స్ టాపర్స్, కెమిస్ట్రీ టాపర్స్, బయో టాపర్స్, మ్యాథ్ టాపర్స్, ఐఐటీ టాపర్స్,బెస్ట్ ఇంగ్లీష్ రీడర్స్, బెస్ట్ తెలుగు రీడర్స్, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ ఇంగ్లీష్, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ తెలుగు, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ హిందీ పాఠశాల కరస్పాండెంట్ కె యస్ వి రవి ప్రకాశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి సర్టిఫికెట్ తో పాటు పుస్తకాలను, మెమెంటో లను అందజేశారు. ఈ సందర్భంగా ఈ విద్యాసంవత్సరంలో క్రీడల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నాలుగు హౌస్ లుగా విభజించి పలు ఆటల పోటీలను నిర్వహించారు. ఆయా హౌస్ లకు క్రికెట్, వాలిబాల్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, కోకో, టెన్నీ కాయింట్, కబడ్డీ, త్రో బాల్ అథెలిటిక్స్ 100, 400 పరుగులు రిలే, బెస్ట్ ప్రిఫెక్ట్, బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద హౌస్, బెస్ట్ హౌస్ ఆఫ్ ద ఇయర్ వీటిలో గెలుపొందిన విద్యార్థులకు సీనియర్ ఉపాధ్యాయులు మెడల్స్, సర్టిఫికెట్ లు, కప్ లను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె యస్ వి రవి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పోటీతత్వం పెరిగిపోయిందని, ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి వివిధ పోటీలలో పాల్గొనాలని అప్పుడే సమాజంలో నిలదొక్కుకుంటారని, ఎవరైతే పోటీనెగ్గి బహుమతులు తీసుకున్నారో వారు భవిష్యత్తు కాలంలో ఇంకా అనేక బహుమతులు పొందాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను మనసులో బలంగా నాటుకొని గట్టిగా కృషి చేస్తూ మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చల్లా వంశీచంద్ రెడ్డి నామినేషన్‌కు తరలిన నేతలు

నవతెలంగాణ-ఆమనగల్

మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమనగల్ కడ్తాల్ మండలాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని వారు చెప్పుకొచ్చారు. నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలివచ్చినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, భగవాన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఉపాధ్యక్షులు రమణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, తలకొండపల్లి మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, కడ్తాల్ పట్టణ అధ్యక్షులు వి.రాంచందర్ నాయక్, డిగ్రీ కృష్ణ, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా వంశీచంద్ రెడ్డిని గెలిపించుకుందాం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ లో చేరిన దేవునిగుడి తండా నాయకులు



నవతెలంగాణ-కేశంపేట

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని దేవునిగుడి తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో వంశీచందర్ రెడ్డిని ఎంపీగా గెలిస్తే రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలలో వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలన్నారు. పార్టీ విజయం కోసం కష్టపడే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో జయరాంనాయక్, దశరథ్ నాయక్,శంకర్ నాయక్ ,సునీల్ నాయక్, చంద్రునాయక్, శంకర్ నాయక్, హాతిరాంనాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నరేష్ నాయక్, కిషన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాకేష్ నాయక్, రాజేందర్ నాయక్ ,శివ నాయక్, రమేష్ నాయక్, జగన్ నాయక్, శ్రీకాంత్ నాయక్, రాజు నాయక్, తరుణ్ నాయక్, నరేష్ నాయక్ ఉన్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి, తైద పర్వతాలు, తండావాసులున్నారు.

'ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించాలి '





నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల ఎంపీగా గడ్డం రంజిత్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని టీటీడీ బోర్డు సభ్యురాలు, ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి సీత కోరారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్‌లో కాంగ్రెస్ చేవెళ్ల ఇన్‌చార్జి భీంభరత్, కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతిభీంభరత్‌లతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని ఆమె ప్రజలను కోరారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చేవెళ్ల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్లు శ్వేతాపాండురంగారెడ్డి, వాణి ప్రకాశ్ గుప్తా, శ్రీనాథ్‌గౌడ్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ప్రకాష్, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రావీందర్‌రెడ్డి, మోకిలా గ్రామ అధ్యక్షులు గ్రౌండ్ల సత్యం, మహబూబ్ హుస్సేన్, ప్రశాంత్, నసీరోద్దీన్ తదితరులున్నారు.

సి-విజిల్'ను సద్వినియోగించుకోండి

- పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్





నవతెలంగాణ-కొడంగల్

ఎంపీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు సి-విజిల్ యాప్‌ను సద్వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ విజయ్‌కుమార్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా, భయభ్రాంతులకు గురిచేసినా, బలవంతంగా ప్రభావితం చేసినా సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చన్నారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించనున్నట్టు తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సి-విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందని, ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న వారెవరైనా ఈ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. సమస్యను ఎప్పటి కప్పుడు కెమెరా ఆన్ చేసుకుని ఫొటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాలన్నారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచనున్నట్టు తెలిపారు. ఈ యాప్ సురక్షితమైనదని, దీనిని ఆపరేటింగ్ కూడా చాలా సులువుగా చేయ వచ్చన్నారు. ఇంగ్లీష్, తెలుగులో సమస్యను పంపించవచ్చన్నారు. పార్లమెంటు ఎన్నికల నేప థ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. 188,197,246, 248, 253,234,269 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. నూతనంగా బోంరాస్ పేట్ మండలంలో మదనపల్లితండా, హంసన్‌పల్లి, కొడంగల్ మండలంలోని బీసీ బాలుర వసతి గృహం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల పాత కొడంగల్, పోచమ్మ కుంటతండా, బోయపల్లి, భవనమ్మ తండా, పలుగురాళ్ల తండాలలో నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పోలింగ్ రోజున ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వికలాంగుల కోసం ర్యాంపు, అన్ని కేంద్రాల్లో వెలుతురు కోసం లైటింగ్, ఫ్యాన్లు, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు నవాజ్. ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కె. గుల్షన్, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం

- ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి తగ్గని ఆదరణ
- గ్రామాల్లో కొత్తగా బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకుందాం
- బీజేపీ, కాంగ్రెస్‌లతో తాండూరు ప్రాంతానికి ఒరుగేదేమీ లేదు
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుదామని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణ కేంద్రంలోని ఆయన నివాసంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దెముల్, కోట్‌పల్లి, తాండూరు, తాండూరుటౌన్, యాలాల, బషీరాబాద్ మండలాల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని అన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కొత్తగా బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాండూరు నియోజకవర్గానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో తాండూరు ప్రాంతానికి ఒరుగేదేమీ లేదనీ ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతీ ఊరికి వచ్చి రచ్చబండ వద్ద కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై పోస్టు కార్డు ఉద్యమం చేద్దామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల కోసం పోరాడిన కాసాని జ్ఞానేశ్వర్ ను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైల్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రాజుగౌడ్, నాయకులు నర్సిరెడ్డి, నరేందర్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ మరికల్

మరికల్ మండలంలోని మాధవరం గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి గడ్డివాము దగ్ధమైన సంఘటన నెలకొంది. గ్రామానికి చెందిన బర్ల వెంకట్ రెడ్డి తన పొలంలో గడ్డివాము వేసుకోవడం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం గడ్డివాముకు విద్యుత్ తీగలు తగలడం వల్ల గడ్డివాము పూర్తిగా దగ్ధం అయిపోయింది. వెంటనే రైతు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వగా నారాయణపేట నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే గడ్డివాము పూర్తిగా కాలిపోయింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ సుమారుగా మూడు లక్షలకు పైగా నష్టం వాటిలిందని రైతు తెలిపాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.





రేగడి ఘనాపూర్ గ్రామంలో ధ్వజస్థభం ప్రతిష్ఠాపన మహోత్సవం

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల పరిధిలోని రేగడి ఘనాపూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ దేవి, నాగ, గ్రామ నాభి శిల సహిత ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాపన మహోత్సవానికి కాంగ్రెస్ చేవెళ్ల ఇన్‌చార్జి పామేన భీంభరత్, పీసీబీ చైర్మెన్ చింపుల సత్యనారాయణరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామాల్లో గ్రామ దేవతల ప్రతిష్ట, పూజలు చేయాలన్నారు. గ్రామదేవతల పూజావిధానం తరతరాలుగా వస్తున్న గ్రామీణ సంప్రదాయమన్నారు. మరోవైపు తన లక్ష్య సాధనకు ఎన్నో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకట్ రెడ్డి, నర్సింహాలు, రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గిరిదర్ రెడ్డి, యువ నాయకుడు రఘు వీర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పీఎసీఎస్ చైర్మెన్ దేవరవెంకట్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుండాల రాములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పెంటయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదులపల్లి రాములు, సీనియర్ జర్నలిస్ట్ రాజేష్, కాంగ్రెస్ నాయకులు సామ అంజి రెడ్డి, చంద్రరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పల్గుట శ్రీనివాస్, పాండు, మాణిక్యం, యాదిరెడ్డి, కావడి తిరుపతి రెడ్డి, విజేందర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, సిర కృష్ణరెడ్డి, వెంకటేష్ గుప్తా, శ్రీకాంత్ రెడ్డి, దినేష్‌రెడ్డి, శివానోళ్ల మాణిక్యరెడ్డి, బీజేపీ మండలం అధ్యక్షులు పాండు రంగారెడ్డి, నీలయోళ్ల నిల్ రెడ్డి, తిప్పని బుచ్చి రెడ్డి, ఉమశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్‌గా పద్మఅనిల్ ముదిరాజ్ 2వ సారి ఎన్నిక

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల కేంద్రంలోనీ శుక్రవారం నూతన బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ సందర్భంగా పార్టీకి చేస్తున్న నిస్వార్ధ సేవను గుర్తించి బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్‌గా పద్మఅనిల్ ముదిరాజ్ రెండోవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించిన తల్లోజు ఆచారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యాదిష్, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

ఎంపీగా చల్లా వంశీచంద్‌రెడ్డి గెలవాలని నెల్లూరు దర్గాలో ప్రార్ధనలు

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకు మంత్రి పదవి రావాలి : మాజీ సర్పంచ్ షరీఫాజహంగీర్

నవతెలంగాణ-కొందుర్గు



ఎంపీగా చల్లా వంశీచంద్‌రెడ్డి గెలవాలని తమ షాద్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్లె వీర్లపల్లి శంకరన్నకు మంత్రిపదవి రావాలని ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు రహమతబాద్ దర్గాలోప్రత్యేక ప్రార్ధనలు చేసినుట్ట మాజీ సర్పంచ్ షరీఫాజహంగీర్ అన్నారు. కొందుర్గు మండల పరిధిలోని పుల్సుమామిడి గ్రామ మాజీ సర్పంచ్ షరీఫాజహంగీర్ కుటుంబం శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లోని రహమాతాబాద్ దర్గాలో ప్రత్యేక ప్రార్తనలు నిర్వహించినట్టు తెలిపారు